## కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం



వివరాలు 2లో..


# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం-12, అక్టోబర్ - 2026 balagamtv100@gmail.com పేజీలు-8




# వచ్చేది ప్రజా ప్రభుత్వం..

- సిద్దిపేట గడ్డ నుంచే మరోసారి ఉద్యమ శంఖారావం : హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి వల్లే రాష్ట్రం ప్రగతి పథాన పయనించిందని, సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కేసీఆర్ వేసిన పునాదే కారణమని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పష్టంచేశారు. చరిత్రలో ఒకసారి ఏర్పడే జిల్లా హోదా, ఒకసారి వచ్చే రైలుమార్గం, సాగునీటి ప్రాజెక్టుల వంటి విజయాలు సిద్దిపేట అభివృద్ధిలో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఈ విజయాల వెనుక కేసీఆర్ కృషి ఎంతగానో ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రైతులు, యువత, విద్యార్థులు, పేదల సమస్యల పరిషారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టంచేశారు. సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన మూడు రోజుల దశాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి హరీశ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో హరీశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు బ్రేకులు వేసి, ప్రాజెక్టులను రద్దు చేయడం, రైతులను కష్టాల్లోకి నెట్టడం తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, విద్యుత్తు ఉత్పత్తి చేయలేక, సాగునీటి ప్రాజెక్టుల మోటర్లు నడుపలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ పాలనలో ఐదేండ్లలోనే అనేక ప్రాజెక్టులు పూర్తిచేశారని, కాలువలు నిండుగా ప్రవహించడం, భూగర్భజలం పెరిగి, సాగుకు 24 గంట ల విద్యుత్తు అందడంతో వ్యవసాయ రంగము ఖచిత్రం మారిందని గుర్తుచేశారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైందని, కరెంటు కోతలతో మోటర్లు మిగతా 3లో..

# తెలంగాణకు ఆర్బీఐ ఊరట



- చేబదులు రుణాల పరిమితి 13.5 శాతం పెంపు
- రూ.2,407 కోట్ల నుంచి రూ.2,733 కోట్లకు పెరిగిన పరిమితి

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి స్వల్పకాలిక నగదు నిర్వహణలో వెసులుబాటు లభించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ (డబ్ల్యూఎంఏ) పరిమితిని 13.5 శాతం పెంచినట్లు కథనం పేర్కొంది. దీంతో ఈ పరిమితి రూ.2,407 మిగతా 3లో..

# ఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల దాడి

- జర్నలిస్టులపై విరుచుకుపడిన పోలీసులు
- నిరసనల ఘటనలపై పలు జర్నలిస్టు సంఘాల ఆగ్రహం
- ప్రెస్ కార్డులు చూపించినా అదుపులోకి తీసుకున్నారు
- ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని ఆరోపణలు
- మహిళా జర్నలిస్టుల లైంగికదాడి ఆరోపణలపైనా చర్యలు తీసుకోవాలి: ఎడిటర్స్ గిల్డ్ డిమాండ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలను కవర్ చేస్తున్న జర్నలిస్టులపై పోలీసులు, భద్రతా బలగాలు వ్యవహరించిన తీరుపై పలు జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రెస్ కార్డులు చూపించినప్పటికీ పలువురు విలేకరులను అదుపులోకి తీసుకోవడం, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల ఫోన్లను స్వాధీనం చేసుకోవడం, వారిపై దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడం పత్రికా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించాయి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను, ప్రజల తరఫున వార్తలు అందించే మీడియాను అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేశాయి. ప్రధాన ఎన్నికల మిగతా 3లో..

# నేడు ఢిల్లీలో కాంగ్రెస్ ఆందోళన



**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 11 :** సర్ అవకతవకల నేపథ్యంలో సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ సోమవారం ఢిల్లీలో నిరసన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో హస్తినకు రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఏఐసీసీ, పీసీసీ, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు ఢిల్లీకి రావాలని కోరింది. దీంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలు ఆదివారం రాత్రి ఢిల్లీకి బయలుదేరారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక విమానంలో వీరంతా వెళ్లారు. వీరంతా సోమవారం ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# తమిళనాడులో ప్రధానికి నిరసన సెగ

- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్
- ప్లకార్డులు, నల్లజెండాలతో సీపీఐ(ఎం), ప్రతిపక్ష పార్టీ, విద్యార్థి సంఘాల ప్రదర్శన
- చెన్నై మెట్రో రెండో దశ ప్రారంభం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** ప్రధాని మోడీకి నిరసన సెగ తగిలింది. ఆదివారం తమిళనాడులో చెన్నై మెట్రో రెండో దశను ప్రారంభించేందుకు వెళ్లిన ప్రధానికి ఊహిం చని విధంగా..గో బ్యాక్ మోడీ అంటూ నినాదాలు హోరెత్తాయి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ను తొలగించా లని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం), ప్రతిపక్ష కూటమి నేతలు,పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించారు. నల్లజెండాలను ముఖాల కు కట్టుకుని, బ్యానర్ పట్టుకుని ఆందోళనలు చేపట్టారు. సభాస్థలి వైపు దూసుకువస్తుండ గా..పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నా రు. సీఈసీపై చర్యలు తీసుకోక పోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కాగారూ. 13,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు..ప్రధాని మోడీ సుమారు చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్ట్ రెండవ దశలోని పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం, ప్రధాని మోడీ పోరూర్ బైపాస్ స్టేషన్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు చెన్నై మెట్రోలో ప్రయాణించారు. మిగతా 3లో..

# ఢిల్లీలో పోలీసుల దౌర్జన్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజధాని ఢిల్లీలో ఆదివారం కొనసాగిన నిరసనపై పోలీసులు తీవ్ర దమనకాండకు పాల్పడ్డారు. రాజధాని అంతా ఖాకీమయం అయ్యింది. ఎక్కడ చూసినా భారీ సంఖ్యలో పోలీసులు, భద్రతా బలగాలు దర్శనమిచ్చాయి. నగరమంతా ఒక యుద్ధ వాతావరణం ఏర్పడటంతో పౌరులు బయటకు రావడానికే భయపడ్డారు. ఎక్కడికక్కడ బారికేడ్లతో రోడ్ల దిగ్బంధం కొనసాగింది. సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఆందోళనకారులు కన్పిస్తే చాలు పోలీసులు మిగతా 3లో..

# రైతును అవమానించిన గజ్వేల్ తహసీల్దార్ సస్పెన్షన్



- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోపై కలెక్టర్ విచారణ
- అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు

వివరాలు 2లో..

# హడావుడిగా ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి



- హస్తిన పర్యటన వెనుక ఆంతర్యమేంటి?
- పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ జరుగుతుందా?

వివరాలు 2లో..

# కాలిన మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లతో రైతుల నిరసన



- విద్యుత్ కోతలపై రాజీవ్ రహదారి దిగ్బంధం
- గంగుల కమలాకర్ సహా పలువురు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

వివరాలు 2లో..

# 200 మందికి పైగా నిర్బంధం..

- రెండో రోజూ సీజేపీ నిరసనలు
- సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు చేస్తూ నిరసనకారులను ఈడ్చుకెళ్లిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** సర్ ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) రెండో రోజైన ఆదివారం కూడా ఢిల్లీలో నిరసన కొనసాగించింది. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ జంతర్ మంతర్ వైపు దూసుకెళ్తున్న ఆందోళనకారులు 200 మందిని పోలీసులు ఈడ్చుకెళ్లి పోలీస్ బస్సుల్లో పడేశారు. ఆదివారం కూడా రాజధానిలో భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, క్రాంతికారి యువ సంఘటన్ (కేవైఎస్) లాంటి విద్యార్థి సంఘాలతో పాటు సీజేపీ మద్దతుదారులు పెద్దయెత్తున ఆందోళనలో పాల్గొన్నారు. వీరు వివిధ మార్గాల్లో జంతర్ మంతర్ వద్దకు బయలుదేరారు. సీపీఐ (ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్ ఆందోళనలో భాగస్వామి కాగా, ఆయనను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ముఖ్యంగా ఆందోళనకారులు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ రాజీవ్‌చౌక్ సమీపంలోని కన్నాట్ ప్లేస్ మీదుగా ఇన్నర్‌సర్కిల్‌కు చేరుకోగానే పోలీసులు వారిని చెదరగొట్టారు. వారిలో కొందరిని ఈడ్చుకెళ్లి పోలీస్ వాహనాలలో వేశారు. మిగతా 3లో..

# ఇండిగో విమానంలో అగ్నిప్రమాదం



- పేలిన పవర్‌బ్యాంక్..
- హైదరాబాద్‌లో ల్యాండింగ్

వివరాలు 3లో..

# తెలంగాణలో విద్యుత్ సంక్షోభం?

- అవసరాలకు సరిపడా సరఫరా లేదంటూ విమర్శలు
- ఒకే రోజు 6.16 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు

2లో..



# రైతును అవమానించిన గజ్వేల్ తహసీల్దార్ సస్పెన్షన్



- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోపై కలెక్టర్ విచారణ
- అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు

గజ్వేల్, అక్టోబర్ 11: రైతు పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఆరోపణలపై సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిని సస్పెండ్ చేశారు. రైతును అవమానిస్తూ మాట్లాడినట్లు ఆరోపణలు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు విచారణ చేపట్టారు.గజ్వేల్ మండలం మక్తమాసాన్‌పల్లికి చెందిన రైతు శాతం ఏసు (రాజు) తన భూసమస్య పరిష్కారం కోసం తహసీ ల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ ఘటనపై ఆదివారం ప్రచురితమైన వార్త నేపథ్యంలో కలెక్టర్ హైమావతి స్పందించి అధికారులతో విచారణ జరిపించినట్లు కథనం పేర్కొంది.విచారణాధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా తహసీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపింది. అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని కూడా ఆదేశించినట్లు సమాచారం.రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యత కలిగిన అధికారులు ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చర్చకు తెచ్చింది.

## నీళ్లు రావు.. కరెంట్ లేదు: పొంగులేటి



హైదరాబాద్, అక్టోబర్ 11: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు రెండో పంట వేయొద్దని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో ఆదివారం పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఆయా కార్యక్రమాల్లో మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను రైతులు గమనంలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనిట్‌కు రూ.15 వెచ్చించి కొందామన్నా కూడా కరెంటు దొరుకడం లేదని స్పష్టం చేశారు.

## ఐక్యతతోనే ఈయూ కూటమి విజయం

### అధికార కూటమిని ఓడించడం అభినందనీయం : ఏపీ ఈయూ

హైదరాబాద్, అక్టోబర్ 11: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో అధికార పార్టీ మద్దతు ఉన్న కూటమితో తలపడి, వారిని ఓడించి ఘనవిజయం సాధించిన ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) కూటమి నాయకత్వానికి ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య ఆదివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అధికార బలం కంటే కార్మికుల విశ్వాసమే గొప్పదని, కార్మికుల ప్రయోజనాల కోసం నిజాయితీతో, నిబద్ధతతో సాగించే పోరాటాలకే ఉద్యోగులు పట్టం కడతారని టీఎస్‌ఆర్టీసీ ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీన లక్ష్యాన్ని ఈయూ నాయకత్వంలో సాధించగలరన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. తెలుగు రాష్ట్రాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్తామని దామోదర్‌రావు, నర్సయ్య తెలిపారు.

## 'ఈయూ' గెలుపు కార్మికుల విజయం

### కూటమి ప్రధాన కార్యదర్శి వెంకన్న, అధ్యక్షుడు బాబు

హైదరాబాద్, అక్టోబర్ 11: రాష్ట్రంలో ఉత్కంఠభరితంగా సాగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులంతా ఏకపక్షంగా ఈయూ కూటమిని గెలిపించడం అభినందనీయమని, ఈ గెలుపు కార్మికుల విజయమని కూటమి ప్రధాన కార్య దర్శి ఈదురు వెంకన్న, అధ్యక్షుడు బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో జేఏసీ కూటమిగా ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ సంఘాలు కలిసి పోటీచేశాయని, కూటమి మద్దతుతో ఈయూ రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మెజారిటీతో విజయబావుటా ఎగురవేసిందని గుర్తుచేశారు. కూటమి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన అన్ని సంఘాల రాష్ట్ర, జోనల్, రీజినల్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళా మణులు, ఏఐటీయూసీ నాయకులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## నవంబర్ 15న ఓబీసీల 'చలో ఢిల్లీ'

### నాగపూర్ ఓబీసీ మహాసభలో శ్రీనివాస్‌గౌడ్, వాడెట్టివార్, సుభాషిణి




హైదరాబాద్, అక్టోబర్ 11: ఓబీసీల హక్కుల సాధన కోసం నవంబర్ 15న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఓబీసీ సంఘాల సమాఖ్య పిలుపునిచ్చింది. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో జాతీయ ఓబీసీ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ సదస్సులో తెలంగాణ మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజయ్ వాడెట్టివార్, సుభాషిణి శరద్ యాదవ్ మాట్లాడారు.రాజకీయాలకు అతీతంగా ఓబీసీలు ఏకంకావాలని వారు పిలుపు నిచ్చారు. ఓబీసీల హకుల సాధనకు ఐక్యపోరాటాలు అవసరమని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. బీసీలకు అన్నిరంగాల్లో న్యాయం జరుగాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాం డ్ చేశారు. 'చలో ఢిల్లీ'కి సన్నాహకంగా అన్నిరాష్ట్రాల్లో సదస్సులు నిర్వహించాలని, ఈ నెలాఖరులోగా హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించారు.

# శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టండి

- కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించాలి



హైదరాబాద్, అక్టోబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైనప్పటికీ శాశ్వత క్యాంపస్ నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినా నిర్మాణం చేపట్టకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతున్నదని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేట్ భవనానికి తరలించే ప్రతిపాదనలతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు.మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని కోరారు. కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. స్థానికంగా, చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని పేర్కొంటూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# హడావుడిగా ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

- హస్తిన పర్యటన వెనుక ఆంతర్యమేంటి?
- పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ జరుగుతుందా?



హైదరాబాద్, అక్టోబర్ 11: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నాలుగు రోజుల క్రితమే హస్తినకు వెళ్లి వచ్చిన ఆయన, తాజాగా మళ్లీ పర్యటించడంతో ఈ పర్యటన వెనుక కారణాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కాంగ్రెస్ అధిష్ఠానంతో కీలక చర్చలు జరిపేందుకే సీఎం ఢిల్లీకి వెళ్లారా? రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, త్వరలో ఖాళీ కానున్న శాసనమండలి స్థానాలపై సంప్రదింపులు జరగనున్నాయా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే పర్యటనకు సంబంధించిన అధికారిక అజెండా వెల్లడికావాల్సి ఉంది. రేవంత్‌రెడ్డి రూ.50 వేల కోట్ల విలువైన ఆస్తులు సంపాదించారంటూ వస్తున్న ఆరోపణలు కూడా ఈ పర్యటనపై చర్చకు కారణమయ్యాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు, వాటిపై ముఖ్యమంత్రి లేదా కాంగ్రెస్ అధిష్ఠానం స్పందన ఏమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది.రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు, 22ఏ నిషేధిత భూముల వ్యవహారాలు, మూసీ సుందరీకరణ ప్రాజెక్టు, కంచె గచ్చిబౌలి భూముల వివాదం వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల హామీల అమలు, నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వ పనితీరుపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ స్పందించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ అధిష్ఠానం వైఖరి ఏమిటన్న ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నాయి. మరోవైపు, ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి నిర్దిష్ట ఆధారాలు, అధికారిక వివరణలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో పార్టీ అంతర్గత వ్యవహారాలు, పదవుల పంపకాలు లేదా రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చ జరిగే అవకాశం ఉందని ఊహాగా నాలు వినిపిస్తున్నాయి. పర్యటన అజెండాపై అధికారిక సమాచారం వెలువడితేనే ఈ అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కాలిన మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లతో రైతుల నిరసన

- విద్యుత్ కోతలపై రాజీవ్ రహదారి దిగ్బంధం
- గంగుల కమలాకర్ సహా పలువురు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



కరీంనగర్, అక్టోబర్ 11: విద్యుత్ కోతలను నిరసిస్తూ కరీంనగర్ రూరల్ మండల రైతులు ఆదివారం రోడ్డెక్కారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దుర్శేడ్‌లోని గోపాల్‌పూర్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారినిదిగ్బంధించారు.ఎండిన పంటలు, కాలిన మోటర్లు, పేలిన ట్రాన్స్ ఫార్మర్లను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మహిళా రైతులు కాలిన మోటర్లు, పేలిన ట్రాన్స్ ఫార్మర్లతో బతుకమ్మ ఆడుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. చిడతలకోలాటంతోగంటన్నరపాటురాస్తారోకో నిర్వహించారు.

**గంగుల కమలాకర్ అరెస్ట్**

నిరసన కారణంగా రాజీవ్ రహదారిపై ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను శాంతింపజేసేందుకు ప్రయత్నించినప్పటికీ నిరసన కొనసాగడంతో గంగుల కమలాకర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులను అదుపులోకి తీసుకున్నారు. గంగుల అరెస్ట్ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. అరెస్టయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. అనంతరం అరెస్టయిన వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు కథనంలో పేర్కొన్నారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ, విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతు న్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించి, ఎల్‌నినో ప్రభావంపై సమీక్షించాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్య మైన విద్యుత్ సరఫరా చేసినప్పుడు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అదే విధంగా సరఫరా చేయలేకపోతున్నదని ప్రశ్నించారు.

# తెలంగాణలో విద్యుత్ సంక్షోభం?

- అవసరాలకు సరిపడా సరఫరా లేదంటూ విమర్శలు
- ఒకే రోజు 6.16 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు



హైదరాబాద్, అక్టోబర్ 11: తెలంగాణలో విద్యుత్ అవసరాలు, సరఫరా మధ్య అంతరం ఏర్పడుతున్నదని వచ్చిన గణాంకాల నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై చర్చ మొదలైంది. అక్టోబర్ 8 నుంచి 10 వరకు వరుసగా మూడు రోజులపాటు విద్యుత్ లోటు నమోదైనట్లు కథనం పేర్కొంది.శనివారం రాష్ట్ర విద్యుత్ అవసరాలు 328.23 మిలియన్ యూనిట్లుగా ఉండగా, సరఫరా 322.07 మిలియన్ యూనిట్లకే పరిమితమైందని తెలిపింది. దీంతో ఒక్కరోజే 6.16 మిలియన్ యూనిట్ల లోటు ఏర్పడినట్లు పేర్కొంది. సెప్టెంబర్ 29న కూడా విద్యుత్ లోటు నమోదైనట్లు వెల్లడించింది.రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు గరిష్ఠంగా 336 మిలియన్ యూనిట్లకు చేరినప్పటికీ, ఇప్పటివరకు సరఫరా గరిష్ఠంగా 324 మిలియన్ యూనిట్లుగా ఉందని కథనం తెలిపింది. ఈ గణాంకాల ప్రకారం గరిష్ఠ అవసరాలు, గరిష్ఠ సరఫరా మధ్య 12 మిలియన్ యూనిట్ల వ్యత్యాసం ఉన్నది. రాష్ట్రంలోని జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తి తగ్గుతున్నదని కథనం పేర్కొంది. శుక్రవారం 114 మిలియన్ యూనిట్లుగా ఉన్న ఉత్పత్తి శనివారం 101 మిలియన్ యూనిట్లకు పడిపోయినట్లు తెలిపింది. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 500 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్-1 షట్‌డౌన్ అయిందని, యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్-1 పనిచేయడం లేదని పేర్కొంది. భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌లో యూనిట్-3 సెప్టెంబర్ 9 నుంచి నిలిచిపోయినట్లు తెలిపింది. శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లోనూ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు కథనంలో వివరించింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై ప్రభావం.. సోలార్ విద్యుత్ అందుబాటులో ఉన్న సమయంలోనే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారని, పగటిపూట కూడా అంతరాయాలు ఎదురవుతున్నాయని కథనం పేర్కొంది. ఫీడర్లను బట్టి కోతలు విధిస్తున్నారని, పరిశ్రమలకు పగటిపూట విద్యుత్ సరఫరా నిలిపివేసి రాత్రివేళల్లో మాత్రమే అందిస్తున్నారని తెలిపింది.విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం లేదని, అవసరమైనప్పుడు బయటి మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేయడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే రాష్ట్ర విద్యుత్ పరిస్థితిపై సమగ్ర నిర్ధారణకు అధికారిక విద్యుత్ గణాంకాలు, ప్రభుత్వ వివరణ, సరఫరా అంతరాయాలకు సంబంధించిన కారణాలను పరిశీలించాల్సి ఉంటుంది.

# కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం..

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నాగర్ కర్నూల్ : పాలన సౌలభ్యం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల్లో కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గతంలో జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారని, దూర ప్రయాణాలు చేయాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే సంకల్పంతో నూతన జిల్లాల ఏర్పాటుకు కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు.నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాది వేసిందని అన్నారు. జిల్లా ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని వెల్లడించారు.

# (మొదటిపేజీ తరువాయి)

## వచ్చేది ప్రజా ప్రభుత్వం..

కాలిపోతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందేదని, ప్రస్తుతం ఆరు నుంచి ఎనిమిది గంటల సరఫరాతోనే సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని హరీశ్ వాపోయారు. పాత రోజులు తెస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి నిజంగానే నాటి రోజులను తెచ్చాడని దెప్పిపొడిచారు. మళ్లీ ఆరు గంటల కరెంటు, కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, ఎండిపోయే పంటలు కనిపిస్తున్నాయని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి, కొత్తగూడెం, సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి సజావుగా సాగేందుకు అవసరమైన బొగ్గు నిల్వలను సమయానికి సమకూర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బొగ్గు సరఫరాలో జాప్యం వెనుక అవినీతి, బంధుప్రీతి ఉన్నాయని ఆరోపించారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీటి లభ్యత ఉన్నా సాగునీటి ప్రాజెక్టుల మోటర్లను నడుపకపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని హరీశ్ ఆవేదన వ్యక్తంచేశారు. తాను ప్రశ్నించిన తర్వాత రంగనాయకసాగర్‌లో కొంతమేర నీటిని నింపారని, అయినా పూర్తిస్థాయి వినియోగంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు మోటర్లను 24 గంటలు నడపాల్సిన చోట పరిమిత సమయం మాత్రమే నడుపుతున్నారని తెలిపారు. దేవాదుల నుంచి నీరు అందితే చేర్యాల, మద్దూరు, ధూళ్మిట్ట, కొమురవెల్లి ప్రాంతాల్లోని రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నిండటంతో పాటు ఆ ప్రాంతాల్లో పంటలు పండే అవకాశం ఉంటుందని పేరొన్నారు.

## ఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల దాడి

కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఈనెల 10న ఢిల్లీలో జరిగిన నిరసనలను కవర్ చేస్తున్న సమయంలో జర్నలిస్టులపై ఈ చర్యలు చోటుచేసుకున్నాయి. జంతర్ మంతర్ పరిసరాల్లో పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలు పలువురు మీడియా ప్రతినిధులను అదుపులోకి తీసుకున్నట్టు పలు కథనాలు వెలువడ్డాయి. జర్నలిస్టుల రక్షణ కోసం పనిచేసే కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) ఈ ఘటనపై స్పందించింది. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులు, మీడియా సిబ్బందిని వెంటనే విడుదల చేయాలనీ, స్వాధీనం చేసుకున్న పరికరాలను తిరిగి ఇవ్వాలనీ, వారిపై భౌతిక దాడులు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరపాలని ఢిల్లీ పోలీసులను కోరింది. నిరసనలు, వాటిని పోలీసులు ఎదుర్కొంటున్న తీరుపై మీడియా ఎలాంటి అడ్డంకులూ లేకుండా వార్తలు అందించే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. 'న్యూస్‌లాండ్రీ'కి చెందిన అశ్వినీ కుమార్ సింగ్, ఆస్తా సవ్యసాచి, అన్మోల్ ప్రీతమ్, 'స్క్రోల్'కు చెందిన ఆయుశ్ తివారీ అదుపులోకి తీసుకున్న జర్నలిస్టుల్లో ఉన్నట్టు సీపీజే తెలిపింది. న్యూస్ లాండ్రీ విలేకరులు వృత్తిపరమైన విధుల కోసం ఉపయోగిస్తున్న ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం ఉందనివివరించింది. మరికొందరుజర్నలిస్టులపైనాదురుసుగావ్యవహరించినట్టు ఆరోపణలు వచ్చాయని వెల్లడించింది.

జర్నలిజం నేరం కాదు..డిజిపబ్ న్యూస్ ఇండియా ఫౌండేషన్ కూడా పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించింది. ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్న విలేకరులు ప్రెస్ కార్డులు చూపించినప్పటికీ అదుపులోకి తీసుకోవడాన్ని తప్పుబట్టింది. ఇది శాంతిభద్రతల పరిరక్షణ చర్య కాదనీ, మీడియాను భయపెట్టే ప్రయత్నమని పేర్కొంది. జర్నలిస్టులు, డిజిటల్ మీడియా ప్రతినిధులు, నిరసనకారులను వెంటనే విడుదల చేయాలనీ, స్వాధీనం చేసుకున్న పరికరాలను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసింది. పోలీసుల దురుసు ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలనీ, శాంతియుతంగా సమావేశమయ్యే పౌరుల హక్కును గౌరవించాలని కోరింది.

'ఎమర్జెన్సీ పరిస్థితులను గుర్తు చేస్తున్నాయి'..జర్నలిస్టుల హక్కులపై పనిచేసే నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే) సైతం ఈ చర్యలను ఖండించింది. జంతర్ మంతర్ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారనీ, అక్కడ జరుగుతున్న ఆందోళనలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవడం ఆందోళనకరమని పేర్కొంది. ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఇండియన్ ఉమెన్ ప్రెస్ కార్ప్స్, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వంటి సంఘాలు వ్యక్తం చేసిన నిరసనలకు మద్దతు తెలిపింది. ఈ పరిణామాలు అత్యవసర పరిస్థితి నాటి పరిస్థితులను గుర్తు చేస్తున్నాయనీ, భిన్నాభిప్రాయాలను అణచివేసే ధోరణి పెరుగుతోందని తన ప్రకటనలో విమర్శించింది.

మహిళా జర్నలిస్టుల లైంగిక దాడి ఆరోపణలు.. ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన

మరోవైపు.. ఈనెల 9న మహిళా జర్నలిస్టులపై లైంగికదాడి జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్టు వచ్చిన ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఇంకా పరిగణనలోకి తీసుకోకపోవడంపై అసంతృప్తి తెలిపింది. ఆరోపణల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. పత్రికా స్వేచ్ఛను, శాంతియుత నిరసన హక్కును గౌరవించాలని జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని, ఢిల్లీ పోలీసులను కోరాయి."

## తెలంగాణకు ఆర్బీఐ ఊరట

కోట్ల నుంచి రూ.2,733 కోట్లకు చేరింది. ఫలితంగా ప్రభుత్వానికి అదనంగా రూ.326 కోట్ల మేర వెసులుబాటు లభించనుంది.ప్రభుత్వ ఆదాయాలు, ఖర్చుల మధ్య తాత్కాలికంగా ఏర్పడే నగదు అంతరాన్ని పూడ్చుకునేందుకు డబ్ల్యూఎంఏ రుణాలు ఉపయోగపడతాయి. ఈ పరిమితి పెంపుతో స్వల్పకాలిక నగదు నిర్వహణ మరింత సులభమయ్యే అవకాశం ఉంది.

గత ఆదాయ గణాంకాల ప్రస్తావన

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రెవెన్యూ రాబడులు పెరిగాయని, ఆర్థిక నిర్వహణలో చేపట్టిన చర్యలు ప్రస్తుత ప్రభుత్వానికి ఉపయోగపడుతున్నాయని కథనం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ రాబడులు రూ.1,69,293 కోట్లుగా నమోదయ్యాయని తెలిపింది. 2024-25లో ఇవి రూ.1,67,804 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరానికి మొదట రూ.2.29 లక్షల కోట్ల రెవెన్యూ రాబడులను అంచనా వేసిన ప్రభుత్వం, ఆ తర్వాత అంచనాను రూ.2.03 లక్షల కోట్లకు తగ్గించిందని కథనం తెలిపింది. వాస్తవ రాబడులు అంచనాల కంటే తక్కువగా ఉండటం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చకు దారితీస్తున్నదని పేర్కొంది.

ఆర్థిక నిర్వహణపై చర్చ..డబ్ల్యూఎంఏ పరిమితి పెంపు వల్ల రాష్ట్రానికి తాత్కాలిక నగదు అవసరాలను నిర్వహించుకునే అవకాశం పెరుగుతుంది. అయితే ఈ సదుపాయం రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆదాయ వృద్ధి లేదా ఆర్థిక స్థిరత్వం లభించినట్లు స్వతంత్రంగా నిర్ధారించదు. రాష్ట్ర ఆదాయాలు, వ్యయాలు, అప్పులు, ఆర్బీఐ నిర్ణయానికి సంబంధించిన అధికారిక వివరాలను పరిశీలించడం అవసరం.

## తమిళనాడులోప్రధానికి నిరసన సెగ

మళ్లీ పోరూర్‌కు మెట్రోలో తిరిగి వచ్చారు. ఈ ప్రయాణంలో మోడీ వెంట తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. 118.9 కిలోమీటర్ల పొడవైన రెండో దశను 2019లో ప్రారంభించారు. ఈ మార్గంలో సుమారు ఆరేండ్ల తరువాత ఆదివారం తొలిరైలు నడిచింది.ఈ కార్యక్రమం తరువాత చెన్నైలోని ఐఐటి మద్రాస్ క్యాంపస్‌కు మోడీ చేరుకున్నారు. పోరూర్ నుంచి ఐఐటి మద్రాస్ ప్రాంగణానికి రోడ్‌షోను మోడీ నిర్వహించారు. రోడ్డు, రైల్వే మౌలిక సదుపాయాలు, ఇంధన నిల్వ, ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులతో సహా మొత్తంగా రూ. 13,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి విజయ్ కూడా మోడీతో పాటు వేదికపై ఉన్నారు. మోడీ మాట్లాడుతూ తమిళనాడును అభివృద్ధి చేయాలని, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ "రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. అవినీతి రహితంగా ప్రభుత్వాన్ని నిర్వహిస్తాం' అని చెప్పారు.ఈ కార్యక్రమం తరువాత నందంబక్కంలోని చెన్నై ట్రేడ్ సెంటర్‌లో జరిగిన జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్ స్వర్ణోత్సవ వేడుకల్లోనూ మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ దేశంలో త్వరలో భారీ క్రీడా కార్యక్రమాలు జరగనున్నాయని వెల్లడించారు. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, 2036 ఒలింపిక్స్ నిర్వహించాలన్న కలను కూడా సాకారం చేసుకునే దిశగా సాగుతున్నామని చెప్పారు.

## ఢిల్లీలో పోలీసుల దౌర్జన్యం

వారివైపు ఉరుక్కుంటూ వెళ్లి చెదరగొట్టడమే కాక, అదుపులోకి తీసుకోవడం కన్పించింది. ఆందోళనను కవర్ చేస్తున్న జర్నలిస్టుల పట్ల కూడా వారు అమానుషంగా వ్యవహరించారు.వారిని కూడా ఆందోళనకారుల్లా భావిస్తూ దురుసుగా ప్రవర్తించారు. పలువురు జర్నలిస్టులు, వీడియో, ఫొటోగ్రాఫర్లను ఆందోళన జరుగుతున్న ప్రాంతాల నుంచి 12 కి.మీ దూరం తీసుకుపోయి వదిలారు. సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్ పట్ల కూడా వారు అదే తీరులో వ్యవహరించారు. ఆయనపై కూడా దౌర్జన్యానికి పాల్పడిన పోలీసులు ఆయనను వ్యాన్‌లో ఎక్కించుకుని దూరంగా రోడ్డుపక్కన విడిచిపెట్టారు. అప్పటికే ఆయన తీవ్రంగా గాయపడి ఉన్నారు. పలువురు పోలీసులు మఫ్టీలో ముఖ్యమైన ప్రాంతాల్లో మోహరించి ఉన్నతాధికారులకు ఆందోళనకారుల గురించి సమాచారాన్ని అందజేశారు. ఆందోళనకారుల నిర్బంధం పేరుతో పవిత్రమైన గురుద్వారాలోని పలువురు పోలీసులు బూట్లతో లోపలికి ప్రవేశించారని ఆరోపణలు వచ్చాయి.

## 200 మందికి పైగా నిర్బంధం..

కొందరు నిరసనకారులను పోలీసుల నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై ఈడ్చుకు వెళ్లడం కన్పించింది. ఆర్‌కే ఆశ్రమ్ మార్గ్ మెట్రోస్టేషన్ నుంచి వస్తున్న వారిని కూడా పోలీసులు అడ్డుకుని సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్నారు. వందలాది మంది ఆందోళనకారులను అరెస్ట్ చేసి నంగ్లోయిలోని సూరజ్‌మల్ స్టేడియానికి తరలించారని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. అలాగే విజయ్ చౌక్ సమీపంలో ఆందోళనలో పాల్గొన్న ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరాను కూడా అరెస్ట్ చేశారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దారుణంగా దాడి చేసి రోడ్డుపక్కన వదిలేశారు. దాడిలో ఆయన తీవ్రంగా గాయపడినట్టు సీపీఎం ఆరోపించింది. 'ఢిల్లీ పోలీసులు అన్ని హద్దులూ దాటారు' అని సీపీఎం ఎక్స్ వేదికగా మండిపడింది.

# ఫైర్‌మన్‌లకు 'అగ్ని' పరీక్ష!

- హెవీ వెహికిల్ లైసెన్స్ ఉంటేనే ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు
- విధులను వదిలేసి ఆర్టీఏ
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ప్రాణాలు తెగించి పోరాడుతున్నా పట్టించుకోని అగ్నిమాపకశాఖ
- సర్కార్ తీరుతో తీవ్రంగా విసిగిపోయామంటున్న ఫైర్‌మన్లు

హైదరాబాద్, అక్టోబర్ 11: రాష్ట్ర అగ్నిమాపకశాఖలో ఫైర్ మన్‌లు కొత్త పరీక్షలు ఎదుర్కొంటున్నారు. హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ పేరిట విధులు వదిలి ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే ఫైర్‌మన్‌లు ప్రమోషన్లు పొందాలన్నా, ఇంక్రిమెంట్లు తీసుకోవాలన్నా హెచ్‌వీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనే నిబంధన మేరకు నిరుడు ప్రభుత్వం జీవో-89 తీసుకొచ్చింది. దీంతో ఎన్నో ఏండ్లుగా ఫైర్‌మన్‌గా, లీడింగ్ ఫైర్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న వారు కూడా ఆర్టీఏ కార్యాలయాలకు పరుగులు పెట్టాల్సి వస్తున్నదని వాపోతున్నారు. సీనియార్టీని పక్కన బెట్టి, నిస్వార్థ విధినిర్వహణను కాలదన్ని.. ఇలా ఏకపక్షంగా జీవోలు తేవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్న తమను ప్రభుత్వం ఇలా అవమానించడం సరికాదని మండిపడ్డుతున్నారు. ఈ విషయంపై కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ఇంక్రిమెంట్లు, విధి నిర్వహణలో పనికి తగిన గుర్తింపుతో వచ్చే పదోన్నతుల హక్కులను అగ్నిమాపకశాఖ కాలరాస్తున్నట్టు ఫైర్‌మన్‌లు చెప్తున్నారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే ఆ ప్రాంతానికి మొదటగా చేరుకుని మంటలు అదుపు చేయడం, మంటల్లో చికుకున్నవారిని రక్షించడం, ఇతర సహాయక చర్యలు చేపట్టడం అగ్నిమాపక సిబ్బంది ప్రధాన బాధ్యతలు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల మధ్య ఫైర్‌మన్‌లు పనిచేయాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ప్రాణాలను పణంగా పెట్టాల్సి ఉంటుంది. అయినప్పటికీ వారికి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే ఇంక్రిమెంట్లు, పదోన్నతులు అని చెప్పడం తీవ్ర అన్యాయమని వాపోతున్నారు. కొందరు రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నప్పటికీ హెవీ లైసెన్స్ కోసం ఆర్టీఏ కార్యాలయాలు, శిక్షణ కేంద్రాల చుట్టూ తిరుగాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు డ్రైవర్లు అందుబాటులో లేని సమయంలో ఫైర్‌మన్‌లు తప్పనిసరిగా వాటర్‌తో వెళ్లే హెవీ వెహికిల్స్‌ను డ్రైవింగ్ చేయాల్సి ఉంటుందని అగ్నిమాపకశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. వారు భారీ వాహనాలతో సందుగొందుల్లోంచి వెళ్లే సమయంలో ఇబ్బందులు ఉంటాయనే ఉద్దేశంతోనే జీవో-89 తీసుకొచ్చామని చెప్తున్నారు. అగ్నిమాపకశాఖలో భారీ ఫైర్ వెహికిల్స్, నీటి ట్యాంకర్లు, హైడ్రాలిక్ పరికరాలు, రక్షణ సామగ్రిని మోసుకొచ్చే వాహనాల వరకు అన్నింటికీ శిక్షణ ఇస్తున్నట్టు చెప్తున్నారు. ప్రమాద తీవ్రతను బట్టి తక్షణమే స్పందించేందుకు తగిన సంఖ్యలో ఉద్యోగులు అందుబాటులో ఉండాలనేది తమ ఉద్దేశమని, ప్రజల ప్రాణాలు రక్షించేందుకే ఈ నిబంధలు తీసుకొచ్చినట్టు అగ్నిమాపకశాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# మున్సిపల్ కమిషనర్ తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం




## బీఆర్ఎస్ కౌన్సిలర్స్

తొర్రూరు,అక్టోబర్ 11:మున్సిపాలిటీ నిధులతో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తూ ప్రైవేటు సంస్థలకు ప్రచారం కల్పించడం సరికాదని తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రజాధనంతో నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో రాజకీయ నాయకులకు ప్రాధాన్యత నిస్తూ, ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్లను విస్మరించడాన్ని ప్రశ్నించారు.ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లు సమావేశమై పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం మున్సిపాలిటీ నిధుల నుంచి లక్షల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, ఈ వేడుకలను ఉమెన్ ఎంపవర్మెంట్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ (వేటా) నిర్వహించినట్లుగా ప్రచారం చేయడం సరి కాదన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించిన కార్యక్రమానికి ప్రైవేటు సంస్థకు ప్రచారం కల్పించడం వెనుక ఉద్దేశమేమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని ప్రభుత్వ కార్యక్రమంలో ఏ హోదాలో వేదికపైకి ఆహ్వానించారని వారు ప్రశ్నించారు. ప్రజలచే ఎన్నికైన కౌన్సిలర్లను వేదికపైకి పిలవకుండా, కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం దారుణమన్నారు. బతుకమ్మ వేడుకలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమమా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా? అన్నది అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీ నాయకుల సూచనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని, ఆయన తీరు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌లా ఉందని ఆరోపించారు. మున్సిపాలిటీ పరిపాలనలో రాజకీయ జోక్యం పెరుగుతోందని ఆరోపిస్తూ, కమిషనర్ వ్యవహార శైలిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కర్నే నాగరాజు, భూసాని జయమ్మ ఉప్పలయ్య, చకిలేల అలివేలు మణిరాజు, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాదుగుల భవాని లత, ధరావత్ పద్మ కిషన్, శ్యామల శ్యామ్, కిన్నెర కవిత సతీష్ పాల్గొన్నారు.

# విద్యావంతుల మౌనం సమాజానికి చేటు

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



హైదరాబాద్, అక్టోబర్ 11: చరిత్రలో ఏ గొప్ప విప్లవాత్మక మార్పు అయినా యువత భాగస్వామ్యంతోనే సాధ్యమైందని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సోమాజిగూడలో పట్టభద్రుల సన్నాహక సమావేశం జరిగింది. మాజీ కార్పొరేటర్ మహేశ్‌యాదవ్, బీఆర్ఎస్వీ నేత మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు శ్రవణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ సమాజంలో మార్పు యువతతోనే సాధ్యమని పేరొన్నారు. ప్రస్తుత విద్యావంతులు, యువతలో రాజకీయాలు, ఓటింగ్‌పై ఉన్న నిర్లిప్తత సమాజానికి ఎంతో నష్టదాయకమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఖైరతాబాద్ వంటి కీలక నియోజకవర్గంలో కేవలం 8 వేల ఓట్లు మాత్రమే నమోదు కావడం విచారకరమని అన్నారు. చదువుకున్నవారు ఎన్నికల రోజును కేవలం ఒక సెలవుదినంగా భావిస్తే అనర్హులు అందల మెకుతారని హెచ్చరించారు.

# అథ్లెటిక్స్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



హైదరాబాద్, అక్టోబర్ 11: రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ పరుగు, క్షేత్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మొత్తం 9 పతకాలు సాధించారు. వీటిలో మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి.అండర్-10 బాలికల విభాగంలో సీహెచ్ లాస్యశ్రీ 60, 200 మీటర్ల పరుగు పందాల్లో స్వర్ణ పతకాలు సాధించింది. లంక పార్వతి ఈ రెండు విభాగాల్లో రజత పతకాలు గెలుచుకుంది. అండర్-10 బాలికల లాంగ్‌జంప్‌లో సాన్విక గౌడ్ కాంస్యం, అండర్-12 బాలికల లాంగ్‌జంప్‌లో ఎం.అశ్విని రజత పతకం సాధించారు. అండర్-14 బాలికల 60 మీటర్ల పరుగులో సింధం వజ్ర వరుణవి కాంస్య పతకం గెలుచుకుంది.బాలుర విభాగంలో అండర్-12 300 మీటర్ల పరుగులో సీహెచ్ రితేష్ రజతం, సీహెచ్ జీవన్ కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థుల విజయాలపై పాఠశాల సిబ్బంది ,యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిం చేందుకు ప్రోత్సహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తెలిపారు.

# 14,15న అగ్రివర్సిటీలో మూడో దశ కౌన్సెలింగ్



హైదరాబాద్, అక్టోబర్11: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ కోటా బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో మిగిలిన సీట్లకు మూడో దశ కౌన్సెలింగ్‌ను ఈ నెల 14,15న నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో మిగిలిన సీట్లకు ఈ నెల 16న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ రెండు కౌన్సెలింగ్‌లు రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగనున్నాయని తెలిపారు. వివరాలకు www.pjtau.edu.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఇండిగో విమానంలో అగ్నిప్రమాదం

- పేలిన పవర్‌బ్యాంక్ .. హైదరాబాద్‌లో ల్యాండింగ్




హైదరాబాద్, అక్టోబర్ 11: ఢిల్లీ నుంచి చెన్నై వెళ్తున్న ఇండిగో విమానంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. విమానం గాల్లో ఉండగా జరిగిన ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఢిల్లీ నుంచి ఇండిగో విమానం (6ఇ6115) చెన్నై బయల్దేరింది. లగేజీ కంపార్ట్ మెంట్‌లోని ఓ ప్రయాణికుడి పవర్‌బ్యాంక్ పేలడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పొగలు వ్యాపించాయి.దీన్ని గమనించిన క్యాబిన్ సిబ్బంది తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. ముందు జాగ్రత్తచర్యగా పైలట్ విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నట్టు ఇండిగో సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

# కరెంట్ కోతలను నిరసిస్తూ సబ్‌స్టేషన్ వద్ద రైతుల వంటవార్పు



జడ్చర్ల అక్టోబర్ 11: విద్యుత్ కోతల వల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలానికి చెందిన ఊర్కొండపేట, జాకినాలపల్లి రైతులు ఆదివారం జాకినా లపల్లి -- సబ్ స్టేషన్ వద్ద వంటవార్పు తో నిరసన తెలిపారు. ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ , రైతులు మాట్లాడుతూ సాగు కోసం అప్పులు చేసి, పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు.అన్నదాతలకుపొలాలకు నీరు పెట్టాల్సిన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాల తో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించే రైతన్నకు కనీసం సక్రమంగా విద్యుత్ సరఫరా కూడా అందడం లేదని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించడం ప్రభుత్వాల బాధ్యతని గుర్తు చేశారు. విద్యుత్ కోతలను నివారించి, నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు రామాంజనేయులు, సూక్కపురం అంజయ్య, శ్రీధర్ రెడ్డి, కటమోని జంగయ్య, ఆలకుంట మల్లేష్, కప్పర చంద్రయ్య, సురేందర్,సాయి రెడ్డి, మోటపురం యాదయ్య, బాల్‌రాజ్ , సిరిగిరి జంగయ్య, జల్లయ్య, పోలే కృష్ణయ్య పాల్గొన్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# అణచివేతలో నిరసనకారుల నిర్బంధం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: అపూర్వమైన భద్రతా నిర్బంధం సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నలుగురు మాజీ ముఖ్యమంత్రులు, యూ ట్యూబర్ ధ్రువ్ రాఠీ సహా 7,000 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకోవడం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ శనివారం జంతర్ మంతర్ వద్ద జరగాల్సిన భారీ సమీకరణను ప్రభుత్వం అడ్డుకోవ డానికి సహాయపడ్డాయి. నిరసనకారులను ఆ ప్రాంతానికి దూరంగా ఉంచడానికి లుటియన్స్ ఢిల్లీలో 30,000 మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించడం మరియు బారికేడ్ల వరుసల వల్ల, నిరసన ప్రదేశంగా నిర్దేశించిన జంతర్ మంతర్ రోజంతా నిర్మానుష్యంగా కనిపించింది. ప్రతిపక్ష పార్టీలు ఈ పరిస్థితిని ఎమర్జెన్సీ కంటే దారుణమైనదిగా అభివర్ణించాయి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యువతను "నిరసనలు కొనసాగించండి" అని పిలుపునిస్తూ, "ఈ పాలనను మరియు రాజ్యాంగంపై దాడి చేసిన వారిని మనం అంతం చేస్తామని" స్పష్టం చేశారు. బొద్దింకల జనతా పార్టీ (సీజేపీ) పిలుపునిచ్చిన నిరసనలో చేరేందుకు ప్రయత్నించిన మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్ (ఆప్), మమతా బెనర్జీ (తృణమూల్ కాంగ్రెస్), పినరయి విజయన్ (సీపీఐ-ఎం), మాణిక్ సర్కార్ (సీపీఐ-ఎం) సహా పలువురు ప్రతిపక్ష నాయకులను రాజధాని వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్నారు. "ఇది అత్యవసర పరిస్థితిని దాటిపోయింది; ఇది సూపర్ ఎమర్జెన్సీగా మారింది," అని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి బెనర్జీ అన్నారు. తమను గంటల తరబడి పోలీసు వాహనాల్లో తిప్పారని అదుపులోకి తీసుకున్న పలువురు నాయకులు ఆరోపించారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబీ, సీనియర్ వామపక్ష నాయకురాలు బృందా కరత్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, కార్యకర్త యోగేంద్ర యాదవ్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) అధ్యక్షురాలు నేహాను కూడా అదుపులోకి గాంధీని తీసుకున్నారు. సీజేపీ నిరసన 'ఫ్లాప్ షో' అని బీజేపీ పేర్కొంది.

న్యూఢిల్లీ: నగరాన్ని "బంధించి" ఉంచే ఉద్దేశంతో జరిగిన నిరసన "ఫ్లాప్ షో"గా ముగిసిందని బీజేపీ శనివారం పేర్కొంది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విదేశీ శక్తులతో కుమ్మక్కై అరాచకాన్ని సృష్టిస్తున్నారని, ఆయనను మీర్ జాఫర్‌తో పోలుస్తున్నారని ఆరోపించింది. జంతర్ మంతర్ వద్దకు వెళ్లిన వందలాది మంది యువకులను, పలువురు రాజకీయ నాయకులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో, ఇది "మూక పాలన"పై ప్రజాస్వామ్యం సాధించిన విజయమని బీజేపీ నాయకుడు సంబిత్ పాత్ర అన్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాత్ర మాట్లాడుతూ, గాంధీని ఒక "నాలాయక్" నాయకుడిగా అభివర్ణించారు. ఒక సమావేశంలో భారత కూటమి చేసిన "ఓటు దొంగతనం" ఆరోపణను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఖండించలేదన్న గాంధీ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. "జంతర్ మంతర్ వద్ద ఏం జరుగుతోంది?"తన 'ఛత్రోన్ కి గూంజ్' కార్యక్రమం కోసం చెన్నైలో ఉన్న ఆయన, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఆర్ఎస్ఎస్‌ల ప్రధాన లక్షణం పిరికితనం" అని కూడా అన్నారు. కాంగ్రెస్,టీవీలలో మరియు వివిధ సోషల్ మీడియా వేదికలపై చూపిస్తున్నది భారతదేశపు వాస్తవ కథను ప్రతిబింబించదు. భారతదేశం శాంతియుతంగా ఉంది, మరియు సుపరిపాలనతో ముందుకు సాగుతోంది," అని పాత్రా అన్నారు. నిరసనల ద్వారా రాజధానిని, యావత్ భారతదేశాన్ని బందీగా ఉంచేందుకు ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు. "ఇక్కడ హింసను రెచ్చగొట్టడానికి, శారీరక ఘర్షణలకు, వీధి పోరాటాలకు ప్రయత్నాలు జరిగాయి. అది ఫ్లాప్ షోగా మిగిలిపోయింది. "మూకస్వామ్యంపై ప్రజాస్వామ్యం విజయం సాధించింది. ఈ రోజు ఢిల్లీలో ప్రజాస్వామ్యం తనను తాను నిరూపించుకున్న తీరును, మరియు మొత్తం పరిస్థితి అదుపులో ఉన్న వాస్తవాన్ని బట్టి చూస్తే, అరాచకవాదులు విఫలమయ్యారని, వారి ప్రదర్శన ఫ్లాప్ అయిందని నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను," అని ఆయన అన్నారు. గాంధీపై విమర్శలు గుప్పిస్తూ, ఆయన ఇటీవలి చర్యలను ఉటంకిస్తూ, పాత్రా ఆయన్ను ద్రోహి అయిన మీర్ జాఫర్‌తో పోల్చారు.ఓట్ల దొంగతనం ఆరోపణలపై సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టినప్పటికీ, సీజేపీ నిరసనకు దూరంగా ఉంది. దీప్కే మరియు ఇద్దరు సీజేపీ నాయకులు,భారతదేశంలోని ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ ప్రాజెక్ట్‌పై ఆయన వ్యాఖ్యలు చేశారు. గతంలో భారతదేశంలోని స్టార్‌లింక్ ప్రాజెక్ట్‌కు లైసెన్స్ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయంపై గాంధీ పార్టీ నాయకులు ప్రశ్నలు లేవనెత్తగా, నేడు ఆయన మస్క్‌ను భారతదేశానికి "స్వాగతిస్తున్నారని" పాత్రా ఆరోపించారు. వామపక్ష పార్టీల నాయకులు, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా ఇతర ప్రతిపక్ష నాయకులను మీర్ జాఫర్‌తో పోలుస్తూ, ఎన్నికలలో గెలవకుండా అధికారంలోకి రావాలనే ప్రయత్నంలో గాంధీ అరాచకాన్ని వ్యాపింపజేస్తుండగా, వృందా కరత్ వంటి వామపక్ష నాయకులు "నక్సలిజం ద్వారా సేకరించిన దోపిడీ డబ్బుతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు" కాబట్టి నిరాధారమైన 'ఓటు దొంగ' ఆరోపణలపై "గందరగోళం" సృష్టిస్తున్నారని, అయితే మోదీ ప్రభుత్వం ఆ నక్సలిజాన్ని అంతం చేసిందని ఆయన ఆరోపించారు.ముంబై నుంచి వచ్చిన విమానం జాతీయ రాజధానిలో దిగిన వెంటనే, సౌరవ్ దాస్ మరియు అశుతోష్ రాంకాను ఢిల్లీ పోలీసులు విమానం లోపల నుంచే అదుపులోకి తీసుకున్నారు. సీజేపీ పంచుకున్న ఒక వీడియోలో, విమానంలోకి ప్రవేశించిన పోలీసు అధికారులతో దీప్కే, "మమ్మల్ని అరెస్టు చేయడానికే ఇక్కడున్నాం, రండి మమ్మల్ని అరెస్టు చేయండి" అని చెప్పడం వినవచ్చు. అదుపులోకి తీసుకునే ముందు, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు వారికి అనుమతి లేదని పోలీసు సిబ్బంది సీజేపీ నాయకులతో చెప్పారు. సీజేపీ నాయకులను నేరస్థుల్లా నిర్బంధిస్తున్నారని దీప్కే అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కూడా ఇలా చేయలేదని ఆయన అన్నారు.




# దసరాకు ఊరెళ్తున్నారా?

# మీ ఇళ్లకు దొంగల నజర్..

- ఇదే పోలీసు వారి హెచ్చరిక!
- సెలవుల్లో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు పోలీసుల కఠిన హెచ్చరికలు
- ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారిపై కన్నేసిన దొంగల ముఠాలు
- అప్రమత్తంగా ఉండాలంటూ పోలీస్ శాఖ ప్రత్యేక నోటిఫికేషన్లు జారీ




హైదరాబాద్, అక్టోబర్ 11: దసరా, బతుకమ్మ పండుగ సెలవులు రావడంతో నగరాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే ప్రజలందరూ తమ సొంతూళ్లకు ప్రయాణమవుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి బస్సులు, రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.మీరు ఆనందంగా పండుగ జరుపుకోవడానికి ఇళ్లకు తాళాలు వేసి వెళ్తుంటే.. దొంగల ముఠాలు కూడా మీ ఇళ్లపై కన్నేసి మాటు వేసి ఉన్నాయని పోలీసులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. అప్రమత్తంగా లేకపోతే పండుగ సంతోషం కాస్తా కాంతివిహీనంగా మారే ప్రమాదం ఉందంటూ పోలీసు అధికారులు ప్రత్యేక నోటిఫికేషన్లు జారీ చేశారు. కలకలం రేపుతున్న ఇటీవలి వాస్తవ సంఘటనలు : ఇటీవల మేడిపల్లిలోని క్యారెట్ లైన్ షోరూమ్‌లో దొంగలు కేవలం 5 నిమిషాల్లోనే 2 కోట్ల విలువైన వజ్రాభరణాలను ఎత్తుకెళ్లడం నగరవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.తాళం వేసిన ఇళ్లే టార్గెట్: నగరం పరిధిలో ఒక కుటుంబం వివాహ వేడుకకు వెళ్లిన సమయంలో, తాళం వేసి ఉన్న వారి ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు.. ఏకంగా 30 లక్షల విలువైన బంగారం, నగదును దోచుకెళ్లారు.చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్: నెక్నాంపూర్ పరిసర ప్రాంతాలలో అర్ధరాత్రి వేళల్లో మారణాయుధాలతో 'చెడ్డీ గ్యాంగ్' తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అవ్వడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది.గ్యాస్ కట్టర్లతో ఏటీఎం లూటీ: శంషాబాద్‌లోని సాతంరాయి వద్ద దొంగలు గ్యాస్ కట్టర్లను ఉపయోగించి ఏటీఎంను పగులగొట్టి 7.4 లక్షల నగదును క్షణాల్లో కాజేసి పరారయ్యారు. ఈ వరుస చోరీల నేపథ్యంలో అక్టోబర్ 7, 2026 న హైదరాబాద్ సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం ఉమ్మడిగా ఒక అత్యవసర పండుగ భద్రతా అడ్వైజరీని (ఖీవర్అజవ ాూఎజఅంశీతీఎ) విడుదల చేసింది. అలాగే అక్టోబర్ 9, 2026 న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్లు మాట్లాడుతూ, పండుగ వేళల్లో సోషల్ మీడియా ద్వారా దొంగలు సమాచారాన్ని సేకరిస్తున్నారని, కాబట్టి ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు.

### ఊరెళ్లే వారు తప్పక పాటించాల్సిన పోలీస్ సూచనలు:

సోషల్ మీడియాలో పోస్టులు వద్దు: చాలామంది "గోయింగ్ టు విలేజ్ ఫర్ దసరా" అంటూ తాము ఊరెళ్తున్న ఫోటోలను, లొకేషన్లను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అప్‌డేట్ చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల మీ ఇల్లు ఖాళీగా ఉందనే విషయాన్ని దొంగలకు మీరే స్వయంగా చెప్పినట్లవుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణం ముగిసి ఇంటికి వచ్చాకే ఫోటోలు షేర్ చేయండి.విలువైన వస్తువులు ఇంట్లో ఉంచొద్దు: మీ ఇంట్లోని భారీ నగదు, బంగారం, వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం అత్యంత సురక్షితం.

స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం: మీరు ఊరెళ్లే ముందు మీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తాము ఇన్ని రోజులు అందుబాటులో ఉండటం లేదనే సమాచారాన్ని రాతపూర్వకంగా ఇవ్వండి. దీనివల్ల పోలీసులు ఆయా వీధుల్లో రాత్రి వేళల్లో గస్తీని తీవ్రం చేస్తారు.సెంట్రల్ లాకింగ్ ఢ సీసీ కెమెరాలు: బయటకి కనిపించేలా పెద్ద పెద్ద తాళాలు వేయడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే విషయం దొంగలకు సులువుగా అర్థమవుతుంది. అందువల్ల లోపలి వైపు ఉండే సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగించండి. వీలైతే ఇంటి ముందు మోషన్ సెన్సార్ లైట్లు (కదలికలను బట్టి వెలిగే లైట్లు), సీసీ కెమెరాలను అమర్చుకుని వాటిని మీ ఫోన్‌కు కనెక్ట్ చేసుకోండి.పేపర్లు, పాలు నిలిపివేయండి: మీరు ఇంట్లో లేని రోజుల్లో వార్తాపత్రికలు, పాల ప్యాకెట్లు గుమ్మం ముందే పేరుకుపోతే దొంగలు సులభంగా కనిపెట్టేస్తారు. కాబట్టి ప్రయాణానికి ముందే వాటి డెలివరీని తాత్కాలికంగా ఆపమని ఏజెంట్లకు చెప్పండి.ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు మీ కాలనీల్లో కనిపిస్తే వెంటనే 'డైల్ 100' కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ ప్రకటించింది. అప్రమత్తతే ఉత్తమ రక్షణ.. జాగ్రత్తగా ప్రయాణించి దసరా పండుగను సంతోషంగా జరుపుకోండి!

## జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్

# కార్యాచరణ ప్రణాళిక




హైదరాబాద్, అక్టోబర్ 11: జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడం, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడ లో ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్.విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు. ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ స్థలం లీజు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రెస్ క్లబ్ ఏజీఎం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘా లను, యూనియన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది.అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముడుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కల్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, ఆర్ .శైలేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి సహా యూసుఫ్ బాబు తదితరులు హాజరయ్యారు. మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందజేయాలని ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు దేవులపల్లి అమర్ ను ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలకమండలి శాలువతో సత్కరించింది.

# అగ్ర మాజీ బాబులు ఈసీకి మద్దతు ఇస్తున్నారు..సార్...

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: విశ్వసనీయమైన ఆధారాలు లేకుండా ఓట్ల రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలను ప్రశ్నిస్తూ, ఎన్నికల కమిషన్ (జుజ)ను, ఓటర్ల జాబితా యొక్క ప్రత్యేక విస్తృత సవరణ (ూ×=)ను గట్టిగా సమర్థిస్తూ, మొత్తం 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ మరియు అనుబంధ సర్వీసుల అధికారులు భారత పౌరులకు ఒక బహిరంగ లేఖను జారీ చేశారు.బూత్ క్యాప్చరింగ్, బ్యాలెట్-బాక్స్ స్టఫింగ్ మరియు ఎన్నికల హింసల యుగం నుండి భారతదేశం రూపాంతరం చెందిందని హైలైట్ చేస్తూ, నేటి ఎన్నికల వ్యవస్థలో పోలింగ్ ఏజెంట్లు, ఈవీఎం సీలింగ్, స్ట్రాంగ్-రూమ్ భద్రత మరియు వీవీప్యాట్ వెరిఫికేషన్‌తో సహా బహుళ స్థాయిల తనిఖీలు మరియు రక్షణలు ఉన్నాయని అధికారులు తెలిపారు. గతేడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికలను వారు ఉదహరించారు, ఆ ఎన్నికలలో రీ-పోలింగ్ జరగకపోవడంతో పాటు 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. "ఒక వ్యవస్థ గెలిచినప్పుడు నిజాయితీగా ఉండి, ఓడిపోయినప్పుడు రిగ్గింగ్‌కు పాల్పడలేదు," అని ఆ లేఖ పేర్కొంది. ఇదే ఈసీ హయాంలో, కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనేక రాష్ట్ర ఎన్నికలలో ఓడిపోవడంతో పాటు 2024లో పార్లమెంటరీ మెజారిటీని కూడా కోల్పోయిందని ఆ లేఖ ఎత్తి చూపింది.ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో మాజీ విదేశాంగ కార్యదర్శి కన్వల్ సిబల్, మాజీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారులు ఆర్.డి. కపూర్, సమీరేంద్ర చటర్జీ, గోపాల్ కృష్ణ, వివేక్ భరద్వాజ్, నవనీత్ సెహగల్ ఉన్నారు.ఇది నియంతృత్వానికి దారితీసింది. విదేశాల్లో నివసిస్తూ, సీఈసీ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ నిరసనలో పాల్గొనేందుకు వచ్చిన రథీని, శనివారం గురుగ్రామ్‌లోని సెక్టార్ 56లో ఉన్న అతని నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం సుమారు 1 గంటకు, ఇంతియాజ్ అలీ మార్గ్‌లోని ఆకాశవాణి భవన్ సమీపంలో బారికేడ్లు దూకిన వందలాది మంది నిరసనకారులు భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వడంతో ఇద్దరు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. నిరసనకారులను భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం, హనుమాన్ సమీపంలో ఇలాంటి ఘటనే జరిగింది. కన్నాట్ ప్లేస్‌లోని ఆలయం వద్ద కొందరు నిరసనకారులు భద్రతా సిబ్బందిపై రాళ్లు విసిరారు.

# పోలీసు నిర్బంధాలపై వామపక్షాల ఆగ్రహం

- లెనిన్ సెంటర్ లో వామపక్షాల నిరసన
- సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: ఢిల్లీ, విజయవాడలలో విపక్షాలు, విద్యార్థి సంఘాలపై జరిగిన పోలీసు నిర్బంధాలను నిరసిస్తూ ఆదివారం విజయవాడ లెనిన్ సెంటర్ వేదికగా వామపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేశారు. సిపిఎం నేత రమణ అధ్యక్షత వహించిన ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'సర్' ప్రక్రియ పేరుతో ఓట్లను అక్రమంగా తొలగించిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేంతవరకు లేదా మోడీ ప్రభుత్వం దిగిపోయేంతవరకు దేశవ్యాప్తంగా యువత పోరాటం ఆపదన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఆదేశాలతో ఇక్కడి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలు, విద్యార్థులపై పోలీసు దాడులు చేయిస్తోందని ఆరోపించారు. పూలే అంబేద్కర్ భవనంలోకి మగ పోలీసులు చొరబడి, విద్యార్థినులను గదుల నుండి బలవంతంగా లాక్కొచ్చి అరెస్ట్ చేయడం దారుణమన్న ఆయన, రాష్ట్రంలో ప్రస్తుతం 'పోలీసు రాజ్యం' నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నగర అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. 'సర్' ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఏకపక్ష నిర్ణయానికి బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో లాఠీఛార్జీలు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. న్యూడెమోక్రసీ నేత రామకృష్ణ మాట్లాడుతూ... ఢిల్లీలో 35 వేల మంది అదనపు బలగాలను పెట్టి, ఇంటర్నెట్, మెట్రో సేవలను నిలిపివేసినా సరే, అక్టోబర్ 20 నిరసన గత జులై నాటి కంటే 20 రెట్లు తీవ్రమైన ప్రతిఘటనను చూపిందని స్పష్టం చేశారు. ఎలక్షన్ కమిషన్ నియామక ప్రక్రియనే మార్చి బిజెపి రాజ్యాంగాన్ని



ఘోరంగా ఉల్లంఘిస్తోందని సిపిఐ (ఎంఎల్) నేత కిషోర్ బాబు విమర్శించారు. ఎస్‌యుసిఐ నేత సుధీర్, ఎంసిపిఐ(యు) నేత కాదర్ బాషా, న్యూడెమోక్రసీ నేత ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులకు వచ్చి మరీ పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని అత్యంత ఫాసిస్టు చర్యగా ఖండించారు. మోదీ, అమిత్ షాల ద్వయం అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ నాయకులు వై. వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబురావు, రాంభూపాల్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, వామపక్ష పార్టీల నాయకులు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

## జిల్లా సాధన కోసం 60 రోజుల పోరాటం..






- నేడు అదే కళాకారులకు గుర్తింపు కరువు!
- రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం పాటలు పాడి ఉద్యమానికి ఊపిరి పోసిన కళాకారుల ఆవేదన..
- జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు కులేరి కిషోర్ కుమార్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
రాజన్న సిరిసిల్ల జిల్లాను సాధించాలనే లక్ష్యంతో సాగిన ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర పోషించారు. జిల్లా ఏర్పాటు కోసం సాగిన పోరాటంలో తమ గొంతును ఆయుధంగా మలుచుకొని సుమారు 15 మంది కళాకారులు పాటల రూపంలో ప్రజల్లో చైతన్యం నింపుతూ ఉద్యమానికి అండగా నిలిచారు. సుమారు 60 రోజుల పాటు కళాకారులుగా పోరాటంలో పాల్గొని, జిల్లా సాధన ఆకాంక్షను తమ పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు కిషోర్ కుమార్ అన్నారు. అయితే జిల్లా ఏర్పడిన తర్వాత తమ కృషికి తగిన గుర్తింపు లభించడం లేదని జిల్లా కోసం పాటలు పాడిన కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు.పాటలతో ఉద్యమానికి ఊపిరి..ఒక ప్రాంతం అభివృద్ధి చెందా లన్నా, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలన్నా ప్రజా ఉద్యమాల్లో కళాకారుల పాత్ర ఎంతో అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్య మాల నేపథ్యంలో పాటలు ప్రజలను ఏకం చేయడంలో, ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించడంలో విశేష పాత్ర పోషించాయి. అదే స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన కోసం జరిగిన పోరాటంలోనూ కళాకారులు తమ గళాన్ని వినిపించారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను పాటల ద్వారా ప్రజలకు వివరించి, ఉద్యమానికి తమ వంతు సహకారం అందించారు.60 రోజుల పాటు సాగిన పోరాటంలో తమ సమయం, శ్రమను వెచ్చిస్తూ సిరిసిల్ల లోని ఉంటూ జిల్లా సాధనే లక్ష్యంగా ముందుకు సాగామని కళాకారులు గుర్తుచేసుకుంటున్నారు. నాడు ఉద్యమ వేదికలపై మారుమోగిన తమ పాటలు, ప్రజల్లో నింపిన ఉద్యమ స్ఫూర్తి ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయని వారు భావిస్తున్నారు.

### జిల్లా వచ్చింది.. కళాకారులకు గుర్తింపు ఏదీ?

ఎన్నో ఆకాంక్షలు, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ, జిల్లా సాధన కోసం పాటలు పాడిన కళాకారుల పరిస్థితిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని వారి ఆవేదన తెలియజేస్తోంది. జిల్లా ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేసిన కళాకారులను గుర్తించి, వారి సేవలను గౌరవించాల్సిన బాధ్యత సంబంధిత వర్గాలపై ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఉద్యమ సమయంలో కళాకారుల పాటలు అవసరమయ్యాయని, జిల్లా సాధన కోసం వారు చేసిన కృషిని గుర్తించడం కూడా అంతే ముఖ్యమని కళాకారులు పేర్కొంటున్నారు. ఉద్యమాల్లో ముందుండి ప్రజలను చైతన్యపరిచిన కళాకారుల సేవలను విస్మరించడం బాధాకరమని వారు ఆవేదన చెందుతున్నారు.కళాకారుల సేవలను గుర్తించాలి..జిల్లా సాధన కోసం పోరాడిన కళాకారుల వివరాలను సేకరించి, వారి సేవలను అధికారికంగా గుర్తించాలని వారు కోరుతున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో ఉద్యమ కళాకారులకు సముచిత గౌరవం కల్పించడంతో పాటు, వారి కళను ప్రోత్సహించేందుకు తగిన అవకాశాలు కల్పించాలని అభిప్రాయపడుతున్నారు. జిల్లా చరిత్రలో జిల్లా సాధన ఉద్యమానికి, ఆ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు తగిన స్థానం కల్పించాలని జిల్లా సాధన కళాకారుల అధ్యక్షుడు కులేరి కిషోర్ కుమార్ కోరుతున్నారు.ప్రజల గొంతుకగా నిలిచి, పాటల ద్వారా ఉద్యమానికి బలాన్నిచ్చిన కళాకారుల సేవలను గుర్తించడం కేవలం గౌరవప్రదమైన చర్య మాత్రమే కాదు.. భవిష్యత్తులో సామాజిక ఉద్యమాల్లో కళాకారులు మరింత ఉత్సాహంగా పాల్గొనేందుకు ప్రోత్సాహం కూడా అవుతుంది.

## సిరిసిల్ల జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి

- రూ.402 కోట్లతో మంజూరైన శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి..
- కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు ప్రస్తుత ప్రాంగణంలోనే కళాశాల కొనసాగించాలి..



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మంధేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు.కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు.ఈ నేపథ్యంలో మండేపల్లి లో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

# కేసీఆర్ దూరదృష్టితోనే కొత్త జిల్లాల ఏర్పాటు

- రాజన్న సిరిసిల్ల అభివృద్ధికి కేటీఆర్ విశేష కృషి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతోనే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో సిరిసిల్ల ప్రాంత ప్రజలు ప్రభుత్వ పనుల కోసం కరీంనగర్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులను తొలగించి స్థానికంగానే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పాటైందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు ప్రక్రియలో అప్పటి మంత్రి కేటీఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.జిల్లాలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, సమీకృత కలెక్టరేట్, పోలీసు కార్యాలయం, గ్రంథాలయం వంటి సంస్థల ఏర్పాటు జరిగిందని అన్నారు . సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధితో పాటు వస్త్ర తయారీ పార్కు, ఆక్వా పరిశ్రమ, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు కూడా కృషి జరిగిందన్నారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు జిల్లా ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు.జిల్లా అభివృద్ధి కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు సైతం చేరాలని అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, తాగునీరు, సాగునీరు, రహదారులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



ప్రభుత్వాలు మారినా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు, విద్యా, వైద్య సంస్థల అభివృద్ధి నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు.జిల్లా ఆవిర్భావం కోసం కృషి చేసిన ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, ప్రజల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో రాజన్న సిరిసిల్లను మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చీకల రామారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు తుల ఉమ, అరుణ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారులకు ఘన సన్మానం

- జిల్లా సాధనలో పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కులేరి కిషోర్ కుమార్, నక్క శ్రీకాంత్‌లకు సత్కారం



ఎల్లారెడ్డిపేట: బలగం టీవీ
రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన ఉద్యమంలో తమ గళాన్ని ఆయుధంగా మలుచుకొని, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉద్యమ కళాకారులు కులేరి కిషోర్ కుమార్, నక్క శ్రీకాంత్‌లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను గుర్తుచేసుకుంటూ ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కులేరి కిషోర్ కుమార్, బోనాల గ్రామానికి చెందిన నక్క శ్రీకాంత్ జిల్లా ఉద్యమ సమయంలో తమ పాటలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. జిల్లా ఏర్పాటు కోసం సాగిన పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం, ఉద్యమ లక్ష్యాలను పాటల రూపంలో



ప్రజలకు చేరవేయడం, జిల్లా సాధన ఆకాంక్షను ప్రజల్లో బలంగా వినిపించడంలో తమ వంతు కృషి చేశారు. ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంత కీలకమో తమ గానంతో చాటిచెప్పారు.సాధారణంగా ఉద్యమాల చరిత్రలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల పోరాటాలు ఎక్కువగా ప్రస్తావనకు వస్తుంటాయి. అయితే ప్రజల్లో చైతన్యం కలిగించడంలో కళాకారులు, గాయకులు పోషించే పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది. ప్రజల ఆకాంక్షలను పాటల రూపంలో వ్యక్తపరుస్తూ, ఉద్యమానికి భావోద్వేగ బలాన్ని అందిస్తూ, ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంలో ఉద్యమ గాయకుల కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన ఉద్యమంలో కులేరి కిషోర్ కుమార్, నక్క శ్రీకాంత్ వంటి కళాకారుల భాగస్వామ్యం ఈ విషయాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. జిల్లా ఏర్పాటు జరిగి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని సన్మానించడం ద్వారా ఆనాటి పోరాటాలను, త్యాగాలను, ప్రజల ఆకాంక్షలను స్మరించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా సాధన కోసం తమ గళాన్ని వినిపించిన కళాకారులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.జిల్లా ఉద్యమంలో పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు లభించిన ఈ గౌరవం వారి సేవలకు గుర్తింపుగా నిలవడంతో పాటు, భవిష్యత్తు తరాలకు ఉద్యమ చరిత్రను తెలియజేసే ప్రయత్నంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన కోసం సాగిన ఉద్యమంలో కళాకారుల పాత్రను స్మరించుకుంటూ కులేరి కిషోర్ కుమార్, నక్క శ్రీకాంత్‌లను బీఆర్ఎస్ నాయకులు శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు,



# ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.
- దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..
- గ్రామాల్లో, కాలనిలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి..




బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:
దసరా పండుగ సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. పండుగకు ఊళ్లకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రత విషయంలో ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిధిలో చోరీల నియంత్రణకు పోలీసు శాఖ తరఫున అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటుగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నన్నారు.గ్రామాల్లో, కాలనిలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు.

దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు..
ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరు వాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచా రాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100/112 కి ఫోన్ చేసి సమా చారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమార్చుకోవాలి. చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్దులు వద్దకు వచ్చి అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.ప్రజలంతా పోలీసులకు సహకరించి, పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే కోరారు.